# కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మంచిరోజులు-ఎమ్మెల్యే

- పంచాయితీలకు దండిగా నిధులు-జోరుగా అభివృద్ధి
- ఈ 20 నెలల్లో గ్రామాల్లో ఎంతో మార్పు కనిపిస్తోంది
- సీఎం చంద్రబాబు అనుభవమే రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోంది-ఎమ్మెల్యే
- ఆత్మకూరులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే





**కందుకూరు శిఖరజనసాక్షి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉన్న సుదీర్ఘ అనుభవమే, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తుందని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ఉలవపాడు మండలం ఆత్మకూరు పంచాయతీలో 43.3 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు.ఆత్మకూరులో 4లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లు,4.5 లక్షలతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, 21.8 లక్షల ఉపాధి పథకం నిధులతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అంతకు ముందు కుమ్మరిపాలెంలో 13 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం లభించింది.సర్పంచ్ నాళం గోవిందమ్మ నారాయణరావు దంపతులు,పంచాయితీ సభ్యులు,టీడీపీనేతలు,కార్యకర్తలు,గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ పరిపా లనలో పంచాయితీల్లో చిన్నచిన్న పనులకు కూడా నిధులు లేని పరిస్థితిని చూశామన్నారు.పంచాయితీ ఖాతాల్లోకి నిధులు జమకాగానే దారి మళ్ళించేవారని గుర్తుచేశారు. ఐదేళ్లపాటు ఒక్క పని కూడా చేయలేక, సర్పంచ్‌లు



నామమాత్రంగా మిగిలిపోయారని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం బెంగళూరులో తలదాచుకో వడం,అప్పుడప్పుడు విజయవాడ వచ్చి ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రభుత్వంపై బురదచల్లి వెళ్లిపోవడం తప్ప జగన్ వల్ల ఉపయోగమేమీ లేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీలకు విడతల వారీగా డబ్బులు ఇస్తోందని,ఈ 20 నెలల్లో పల్లెల్లో ఎంతో అభివృద్ధి కనిపించిందని నాగేశ్వరరావు తెలిపారు. సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలవలు, పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరాతో పాటు అన్ని మౌలిక వసతులు సక్రమంగా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.చంద్రబాబు75 సంవత్సరాల వయసులో రోజుకు 15 గంటలు ప్రజల కోసం కష్టపడుతున్నారని, మనమందరం ఆయనకు మద్దతుఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.అమరావతిని ఎవరూ కదల్చకుండా,రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తుచేశారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నారా లోకేష్ కష్టపడుతున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.ఆత్మకూరు గ్రామం పక్కనే ఉన్న మన్నేరు ద్వారా గతంలో ఇసుక తెచ్చుకోవాలంటే వైసీపీ నేతల పర్మిషన్ అవసరం ఉండేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా తీసుకెళ్లే అవకాశం కలిగిందని అన్నారు.అనంతరం గ్రామస్తులు నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు.పంచాయితీ పాలకవర్గ పదవీకాలం ముగియబోతున్న సందర్భంగా సర్పంచ్,వార్డు సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాళం గోవిందమ్మ, టీడీపీ నేత నాళం నారాయణరావు,గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొల్లి అవినాష్,నెల్లూరు పార్లమెంట్ కార్య నిర్వాహ కార్యదర్శి మద్దసాని మహేంద్ర,మాజీ సర్పంచ్ అమర్నేని రాములు,క్లస్టర్ ఇన్‌చార్జి బెల్లం కృష్ణ మోహన్,టీడీపీ నేతలు బండి వెంకటసుబ్బయ్య,దేవినేని అవినాష్,కొల్లి శ్రీను, దేవినేని శ్రీనివాసులు,నాళం విజయ శేఖర్, పంచాయితీ వార్డు సభ్యులు చిడితోటి కోటేశ్వరరావు,దేవినేని శ్రీహరి,వెంకారెడ్డి,దామచర్ల రమణమ్మ,ఎండ్లూరిలాజర్,అమర్నేనిశ్రీహరి,శ్రీధర్‌రావు,దామచర్ల వెంకటేశ్వర్లు,ఎంపీడీఓసురేష్,వ్యవసాయ అధికారి విజయకుమార్, శాఖలఅధికారులు, మండలంలోని టీడీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తుల అనుభవాలు

## శ్రీ గోనుగుంట పెద్ది శెట్టి

**కందుకూరు శిఖరజనసాక్షి:** 2004వ సంవత్సరంలో నేను మొగిలిచెర్ల లో గల శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరానికి ధర్మకర్తగా మందిర నిర్వహణా బాధ్యతలు చేపట్టాను.అప్పట్లో శ్రీ స్వామందిరానికి దర్శనం కోసం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కూడా ఉండేవి కాదు.వాళ్ళ ఏర్పాట్లు వాళ్లే చూసుకోవాల్సి వచ్చేది.ముఖ్యంగా శనివారం సాయంత్రం పూట భక్తుల అవస్థలు వర్ణనాతీతంగా ఉండేవి.వర్షం కురిస్తే తలదాచుకోవడానికి కేవలం శ్రీ స్వామివారి మందిరం లోని మంటపం ఒక్కటే దిక్కు.అందరికీ ఆ మంటపం సరిపోయేది కాదు.అలానే సర్దుకొని వుండేవారు.ప్రధాన ఆలయం చుట్టూరా కనీసం పందిరి వేయించినా కొంతలో కొంత ఇబ్బంది తప్పుతుందని భావించాను.శ్రీ స్వామివారి మందిరానికి వెనుక వైపు ఆర్య వైశ్య సత్రం ఉన్నది.శ్రీ స్వామివారికి ఆశ్రమాన్ని నిర్మించిన శ్రీ మీరా శెట్టి ఆధ్వర్యంలోనే ఆ ఆర్యవైశ్య సత్రం కూడా నిర్వహింపబడేది.కానీ కొద్దిరోజుల్లోనే.విజయవాడ వాస్తవ్యులు శ్రీ గోనుగుంట పెద్ది శెట్టి ఆ సత్రం యొక్క నిర్వహణా బాధ్యతలు చేపట్టారు.పెద్ది శెట్టి శ్రీ స్వామివారికి పరమ భక్తులు.ప్రతి సంవత్సరము రెండు మూడు సార్లు మందిరానికి వచ్చి దర్శనం చేసుకొని వెళ్లేవారు.2004లో నేను శ్రీ స్వామివారి మందిర ధర్మకర్తగా బాధ్యత తీసుకున్న తరువాత పెద్దిశెట్టితో సాన్నిహిత్యం ఏర్పడింది.ఒకసారి పెద్దిశెట్టి మందిరానికి వచ్చినప్పుడు భక్తుల సౌకర్యార్థం మందిరం చుట్టూరా రేకులతో పందిరి లాగా వేద్దామని అనుకున్నానని,నేను కొంత మొత్తాన్ని భరించడానికి సిద్ధంగా ఉన్నానని,మిగిలిన మొత్తానికి వారి సహకారం కావాలని అడిగాను.నావైపు సాలోచనగా చూసి ఆలోచిస్తాను..మళ్లీ చెపుతాను అని అన్నారు.అంతేకానీ స్పష్టమైన హామీ మాత్రం ఇవ్వలేదు.తిరిగి విజయవాడ వెళ్లిపోయారు..నా వద్ద ఉన్న నగదుతో పని పూర్తి కాదు.మొదలుపెట్టి మధ్యలో ఆపడం బాగుండదు.ఏమి చేయాలి శ్రీ స్వామివారి సమాధి వద్ద ప్రార్థన చేసుకున్నాను.ఆ ప్రక్కరోజు మా సిబ్బంది వచ్చి. అయ్యా.మనం రేకులతో పందిరి వేయించాలని అనుకున్నాము కదా..ముందు పని మొదలుపెడదాము.ఆ తరువాత మందిరానికి వచ్చే భక్తులను



విరాళాలు అడుగుదాము.కొద్ది మందైనా స్పందించి ఎంతో కొంత సహాయం చేస్తారు.అలా మెల్లిగా పని పూర్తి చేద్దాము అన్నారు.ఈ సూచన అమలు చేయాలని అనుకున్నాను.సరే మంచిరోజు చూసి పని మొదలుపెట్టాలని సంకల్పించాను. ఆరోజు సాయంత్రం.ఆర్యవైశ్య సత్రం మేనేజర్ నా దగ్గరకు వచ్చి పెద్దిశెట్టి మీ ఫోన్ నెంబర్ కనుక్కోమని చెప్పారండీ..మీతో మాట్లాడతారట అన్నారు.నెంబర్ ఇచ్చాను.ఆ రాత్రికి పెద్దిశెట్టి నాకు ఫోన్ చేసి ప్రసాదూ నువ్వు రేకులతో పందిరి లాగా వేయాలని అనుకున్నావు కదా..రేపుదయం విజయవాడ నుంచి మా పనివాళ్ళను పంపుతున్నాను.శ్రీ స్వామివారి మందిరంలో ఎంత మేర పందిరి వెయించాలని నువ్వు అనుకున్నావో ఆ లెక్క వాళ్లకు చెప్పు వాళ్ళు ఎస్టిమేషన్ వేసి నాకు చెపుతారు.మొత్తం సామాను ఇక్కడినుంచి నేను పంపిస్తాను.మా పనివాళ్ళు అక్కడే ఉండి.పని పూర్తి చేసి తిరిగి వస్తారు.నువ్వు ఒక్క నయాపైసా కూడా ఖర్చు చేయొద్దు.ఆ స్వామివారికి నేను ఈ మాత్రం సేవ చేసుకుంటాను. అన్నారు.ఆ నిమిషంలో నాకు కృతజ్ఞత ఎలా తెలుపుకోవాలో కూడా తెలియ లేదు.కేవలం ధన్యవాదములండీ అని మాత్రం అన్నాను.మరో వారం కల్లా అనుకున్న విధంగా పని పూర్తి అయింది..మరో రెండు రోజుల్లో పెద్దిశెట్టి మళ్లీ మందిరానికి వచ్చారు. ఇప్పుడు నీకు తృప్తిగా ఉందా. అన్నారు నవ్వుతూ తలవూపాను..నువ్వు నన్ను అడిగిన రోజు..నేను ఆలోచిస్తాను అన్నాను.విజయవాడ వెళ్లిన తరువాత అంతా స్వామివారి ఆదేశం అని అనిపించింది.ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా నీకు ఫోన్ చేసాను. అన్నారు..శ్రీ పెద్దిశెట్టి ఆ ఒక్క పనితో ఆగలేదు.భక్తులు తలదాచుకోవడానికి నాలుగువందల చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు షెడ్లు..వేయి చదరపు అడుగుల విస్తీర్ణంతో మరో షెడ్డు కూడా కట్టించారు.ఈనాటికి కూడా ఆ కట్టడాలు భక్తులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి.స్వామివారిని అత్యంత భక్తితో కొలిచిన ధన్యజీవి శ్రీ పెద్దిశెట్టి వయోభారంతో పాటు ఆరోగ్యం సహకరించక పోయినా..లేని శక్తి కూడ గట్టుకొని..ప్రతి శివరాత్రికి, అలానే శ్రీ స్వామివారి ఆరాధనా ఉత్సవాలకు తప్పనిసరిగా మందిరానికి వచ్చి శ్రీ స్వామివారి సమాధిని దర్శించుకొని వెళ్లేవారు.వారు ప్రస్తుతం భౌతికంగా లేరు కానీ వారు శ్రీ స్వామివారి కి చేసిన సేవ సదా స్మరించుకుంటాము.

పెద్దిశెట్టి ...పాలరాతి విగ్రహం...రేపటి భాగంలో..సర్వం..శ్రీ దత్తకృప

శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరం వద్ద ఏర్పాట్లు కొఱకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : పవని కృష్ణ కిరీటి: 72078 75712

(పవని నాగేంద్ర ప్రసాద్.శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం.మొగలిచెర్ల గ్రామం.లింగసముద్రం మండలం..ప్రకాశం జిల్లా..పిన్ : 523 114..సెల్..94402 66380-99089 73699).

# కొత్తూరు రామాలయంలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి శిఖరజనసాక్షి:** హనుమంతునిపాడు మండలం కొత్తూరు గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల పంచలోహ విగ్రహాల ప్రతిష్ట కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు.దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం కమిటీ వారు కదిరి బాబురావుకు స్వాగతం పలికి పూలమాలవేసి శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో రక్షిత ఫార్మసి అధినేత చందన రామేశ్వరరావు, కదిరిరమణయ్య,గోను చంద్రశేఖర్ రెడ్డి,నందనవనం ఎంపీటీసీ సభ్యులు



నారాయణ స్వామి,యంశివ,యం.రంగసాయి యాదవ్,బేతం మనీష్, పాల్గొన్నారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.